# కరెంట్ అఫైర్స్

## జాతీయం

**1.** నేషనల్ శాంపిల్ సర్వే కార్యాలయం (ఎన్ఎస్ఎస్ఓ) తాజాగా చేపట్టిన కార్మికశక్తి సర్వే ప్రకారం 2017-18 (జులై-జూన్)లో నిరుద్యోగిత 45 ఏళ్ల గరిష్ఠస్థాయికి చేరింది. అది ఎంత శాతం? (ఈ గణాంకాలను ప్రభుత్వం తిరస్కరించింది)

1) 6.1% 2) 6.3% 3) 6.5% 4) 6.7%

**2.** పుల్వామా ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌కు కల్పిస్తున్న అత్యంత ప్రాధాన్య దేశం (మోస్ట్ ఫేవర్డ్ నేషన్ - ఎంఎఫ్ఎన్) హోదాను భారత్ ఇటీవల వెనక్కి తీసుకుంది. ఏ సంవత్సరంలో భారత్ పాకిస్థాన్‌కు ఎంఎఫ్ఎన్ హోదా కల్పించింది?

1) 1992 2) 1994 3) 1996 4) 1998

**3.** విదేశీ పర్యటకులను మరింత ఆకర్షించే లక్ష్యంతో ఇ-వీసా, ఇ-బిజినెస్ వీసాల కాలపరిమితిని 60 రోజుల నుంచి ఎంతకు పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది?

1) 3 నెలలు 2) 6 నెలలు
3) 9 నెలలు 4) ఏడాది

**4.** పాకిస్థాన్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై కస్టమ్స్ డ్యూటీని భారత్ ఇటీవల ఎంత శాతం మేర పెంచింది?

1) 50% 2) 100% 3) 150% 4) 200%

**5.** అసంఘటిత రంగంలోని కార్మికులు 60 ఏళ్ల తర్వాత పెన్షన్ పొందేందుకు ఉద్దేశించిన 'ప్రధానమంత్రి శ్రమయోగి మాన్‌ధన్ (పీఎంఎస్‌వైఎం)' పథకం కింద పేర్లు నమోదు చేసుకునే ప్రక్రియ ఏ రోజున ప్రారంభమైంది?

1) 2019, ఫిబ్రవరి 16 2) 2019, ఫిబ్రవరి 17
3) 2019, ఫిబ్రవరి 18 4) 2019, ఫిబ్రవరి 20

**6.** ఏ నగరంలో రూ. 13 వేల కోట్లతో నిర్మించతలపెట్టిన మెట్రోరైలు ప్రాజెక్టుకు 2019, ఫిబ్రవరి 17న ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు?

1) లఖ్‌నవూ 2) గాంధీనగర్ 3) పట్నా 4) హజారీబాగ్

**7.** ఆస్ట్రనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) తొలి మహిళా అధ్యక్షురాలిగా ఇటీవల ఎవరు మూడేళ్ల కాలానికి ఎన్నికయ్యారు?

1) డాక్టర్ జి.సి. అనుపమ 2) డాక్టర్ కె. హరిత
3) డాక్టర్ సి. అవంతి 4) డాక్టర్ ఆర్. పల్లవి

**సమాధానాలు:** 1-1; 2-3; 3-4; 4-4; 5-2; 6-3; 7-1.

## అంతర్జాతీయం

**1.** మెక్సికో సరిహద్దులో గోడ నిర్మాణానికి కాంగ్రెస్ అనుమతి అవసరం లేకుండానే నిధులు పొందేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏ రోజున జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు?

1) 2019, ఫిబ్రవరి 13 2) 2019, ఫిబ్రవరి 15
3) 2019, ఫిబ్రవరి 17 4) 2019, ఫిబ్రవరి 19

**2.** 2019, ఫిబ్రవరి 13 న ఏ దేశానికి చెందిన సైనిక దళాలు (రివల్యూషనరీ గార్డ్స్) ప్రయాణిస్తున్న బస్సుపై ఆత్మాహుతి దాడి జరిగిన ఘటనలో 27 మంది మృతిచెందారు?

1) ఇరాక్ 2) సౌదీ అరేబియా 3) ఇరాన్ 4) దక్షిణ కొరియా



www.eenadupratibha.net

**3.** ఉత్తర కొరియాతో శాంతి చర్చలు జరిపినందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఇటీవల ఎవరు ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి పురస్కారానికి నామినేట్ చేశారు?

1) దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్ జే ఇన్

2) చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్

3) పాకిస్థాన్ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్

4) జపాన్ ప్రధానమంత్రి షింజోఅబే

**4.** కిందివాటిలో ఏ వ్యాధి కేసులు 2018 లో రెట్టింపై 2,29,068 కి చేరినట్లు (2017లో ఈ సంఖ్య 1,15,117గా ఉంది) ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల వెల్లడించింది?

1) ఆటలమ్మ (తట్టు) 2) క్షయ

3) కలరా 4) ఎయిడ్స్

**5.** తమ దేశ అత్యున్నత పౌర పురస్కారం 'నిషాన్-ఇ-పాకిస్థాన్'ను 2019, ఫిబ్రవరి 18 న పాకిస్థాన్ అధ్యక్షుడు ఆరిఫ్ ఆల్వీ ఎవరికి ప్రదానం చేశారు?

1) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

2) సౌదీ యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్

3) చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్

4) బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా

**6.** 2019 ఫిబ్రవరిలో అర్జెంటీనా అధ్యక్షుడు మౌరిసియో మక్రి భారత పర్యటన సందర్భంగా రక్షణ, అణు ఇంధనం, పర్యాటకం, సమాచార సాంకేతికత, వ్యవసాయం తదితర రంగాలకు సంబంధించి రెండు దేశాల మధ్య ఎన్ని ఒప్పందాలు కుదిరాయి?

1) 5 2) 10 3) 15 4) 20

**7.** ఒలింపిక్స్ - వేదికలకు సంబంధించి సరైన జతలను గుర్తించండి.

i) 2020 a) లాస్ ఏంజల్స్

ii) 2024 b) పారిస్

iii) 2028 c) టోక్యో

1) i-a, ii-b, iii-c 2) i-a, ii-c, iii-b

3) 1-c, ii-b, iii-a 4) 1-c, ii-a, iii-b

**8.** 'భూతాపం' (గ్లోబల్ వార్మింగ్) పదాన్ని కనిపెట్టడంతో పాటు 'క్లైమేట్ సైన్స్ పితామహుడి'గా పేరు గాంచిన ప్రముఖ శాస్త్రవేత్త వాలెస్ స్మిత్ బ్రొకెర్ 2019, ఫిబ్రవరి 18 న ఎక్కడ మరణించారు?

1) న్యూయార్క్ 2) లండన్

3) బెర్లిన్ 4) కాన్‌బెర్రా

**సమాధానాలు:** 1-2; 2-3; 3-4; 4-1; 5-2; 6-2; 7-3; 8-1.

## రాష్ట్రీయం

**1.** అమెరికాకు చెందిన బెర్క్‌షైర్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ 2018 సంవత్సరానికి 'ఇండియాస్ బెస్ట్ కంపెనీ అవార్డు'ను ఏ సంస్థకు ప్రకటించింది?

1) ఇండియన్ ఆయిల్ 2) సింగరేణి కాలరీస్

3) హిందుస్థాన్ లీవర్ 4) ఓఎన్‌జీసీ

**2.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) రాష్ట్రంలో అయిదెకరాల లోపు ఉన్న రైతు కుటుంబాలకు రూ. 9 వేల చొప్పున పెట్టుబడిసాయం అందించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్రం పీఎం కిసాన్ కింద ఇచ్చే రూ. 6 వేలతో కలిపి ఒక్కో కుటుంబానికి రూ. 15 వేలు అందుతుంది.

బి) పీఎం కిసాన్ వర్తించని, అయిదెకరాల పైన ఉన్న రైతు కుటుంబాలకు రూ. 10 వేల చొప్పున పెట్టుబడి సాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

సి) అయిదెకరాల లోపు, అయిదెకరాలు పైబడిన రైతులకు తక్షణ సాయంగా రూ. 4 వేల మొత్తాన్ని మార్చిలోగా రైతుల ఖాతాల్లో వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

డి) పెట్టుబడి సాయం రూపంలో కౌలు రైతుల కుటుంబాలకు ఏడాదికి రూ. 15 వేల చొప్పున అందించాలని కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

1) ఎ, బి
2) ఎ, బి, సి
3) ఎ, బి, డి
4) పైవన్నీ

**3.** ప్రభుత్వరంగ చమురు మార్కెటింగ్ దిగ్గజం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) లిమిటెడ్ సంస్థ తెలంగాణలోని ఏ జిల్లాలో ఏర్పాటు చేయబోయే క్షేత్రస్థాయి పెట్రోలియం స్టోరేజి, పంపిణీ టర్మినల్‌కు కేంద్ర పర్యావరణ శాఖ నిపుణుల కమిటీ ఇటీవల అనుమతిచ్చింది?

1) యాదాద్రి భువనగిరి
2) భద్రాద్రి కొత్తగూడెం
3) జోగులాంబ గద్వాల
4) జయశంకర్‌భూపాలపల్లి

**4.** అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు అనేక హెల్ప్‌లైన్ నంబర్లకు ఫోన్ చేసే బదులు ఒకే ఒక్క నంబరు 112కు ఫోన్ చేసే సదుపాయం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా 16 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఏ రోజు నుంచి అందుబాటులోకి వచ్చింది?

1) 2019, ఫిబ్రవరి 18
2) 2019, ఫిబ్రవరి 19
3) 2019, ఫిబ్రవరి 20
4) 2019, ఫిబ్రవరి 21

**5.** స్వాతంత్ర్య పోరాటయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ఉత్సవంగా ఏ రోజున నిర్వహించింది?

1) 2019, ఫిబ్రవరి 20
2) 2019, ఫిబ్రవరి 21
3) 2019, ఫిబ్రవరి 22
4) 2019, ఫిబ్రవరి 23

**6.** తెలంగాణ మంత్రులు - వారి శాఖలకు సంబంధించి సరైన జతలను గుర్తించండి.

| | |
|---|---|
| i) ఈటల రాజేందర్ | a) వైద్యారోగ్య శాఖ |
| ii) ఎర్రబెల్లి దయాకర్‌రావు | b) పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి |
| iii) సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి | c) వ్యవసాయం, పౌర సరఫరాలు |
| iv) కొప్పుల ఈశ్వర్ | d) ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగులు, వయోవృద్ధ సంక్షేమం |

1) i-d, ii-c iii-b iv-a
2) i-a ii-b, iii-c, iv-d
3) i-b, ii-a, iii-d, iv-c
4) i-b, ii-d, iii-c, iv-a

**సమాధానాలు:** 1-2; 2-4; 3-1; 4-2; 5-3; 6-2.

**ఇతరాలు**

**1.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) సముద్ర జీవుల పరిరక్షణ కోసం కృషిచేస్తున్న హరియాణాలోని అశోకా యూనివర్సిటీ ప్రొఫెసర్ దివ్య కర్నాడ్ ప్రతిష్ఠాత్మక 'గ్లోబల్ ఫ్యూచర్ ఫర్ నేచర్' అంతర్జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు.

బి) అటవీ, జంతు, వృక్ష జాతులను కాపాడేందుకు విశేష కృషిచేస్తున్న ముగ్గురికి ఈ పురస్కారాన్ని ఏటా ప్రదానం చేస్తారు.

సి) 2019 సంవత్సరానికి ఈ పురస్కారానికి ఎంపికైనవారిలో దివ్యతో పాటు బ్రెజిల్‌కు చెందిన ఫెర్నాండా అబ్రా, రువాండాకు చెందిన ఎన్‌సెంగిమన్ ఉన్నారు.

డి) ఈ అవార్డుకు ఎంపికైన తొలి భారతీయ మహిళగా, రెండో భారతీయ వ్యక్తిగా దివ్య నిలిచారు. 2008లో తొలిసారిగా ఈ పురస్కారాన్ని డాక్టర్ చారుదత్త మిశ్రా గెలుచుకున్నారు.

1) ఎ, బి 2) ఎ, బి, సి 3) ఎ, సి, డి 4) పైవన్నీ

**2.** మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఇటీవల దేశంలోని ఏ సంస్థ 'డ్రగ్ ఫ్రీ ఇండియా' ఉద్యమాన్ని ప్రారంభించింది?

1) ఆర్ట్ ఆఫ్ లివింగ్ 2) ఈషా ఫౌండేషన్

3) పతంజలి యోగ 4) బచ్‌పన్ బచావో ఆందోళన్

**సమాధానాలు:** 1-4; 2-1.

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**

www.eenadupratibha.net
www.eenadupratibha.net